సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,12 జూన్ 2024

రూ.10 కోట్లతో బయోమెథనేషన్ ప్లాంట్

- పనుల వేగవంతానికి చర్యలు
- కమిషనర్ జే.వెంకటరావు

కాకినాడ, మేజర్ న్యూస్ : తడి చెత్త నుంచి సీఎన్‌జీ గ్యాస్‌ను ఉత్పత్తిచేసే బయోమెథనేషన్ ప్లాంట్ నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానుందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులను మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చొల్లంగి గ్రామంలో 6.45 ఎకరాల విస్తీర్ణంలో ఈ బయోమెథనేషన్ ప్లాంట్ నిర్మాణమవుతుందన్నారు. తడిచెత్త నుంచి సీఎన్‌జీ గ్యాస్‌ను ఉత్పత్తి చేసేందుకు సంబంధించి హెచ్ఆర్ స్కేర్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు వర్క్ ఆర్డర్ కూడా ఇచ్చామన్నారు. ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ సమస్యలు, ఇతర అంశాలను సత్వరమే పరిష్కరించి పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతీ రోజు 40 టన్నుల తడిచెత్తను ప్రోసెసింగ్ చేసి దాని ద్వారా గ్యాస్‌ను ఉత్పత్తి చేసేందుకు ఈ ప్లాంట్ ఏర్పాటవుతుందన్నారు. ఈ సందర్భంగా బయోమెథనేషన్‌ప్లాంట్ నిర్మాణ పనుల ప్రగతిపై అక్కడి అధికారులు, కాంట్రాక్టు పొందిన సంస్థ ప్రతినిధులతో కమిషనర్ చర్చించారు. ఆయన వెంట డిఈ రామారావు, ఇతర అధికారులు ఉన్నారు.

ap-EAPCET-2024 ఫలితాలలో

ఆదిత్య జయకేతనం

- 13, 25, 31, 47, 57, 67, 76, 79, 100 .....
స్టేట్ ర్యాంకులు కైవసం

కాకినాడ,మేజర్‌న్యూస్ : మంగళవారం ప్రకటించిన ఆర్జీ జూర్జాజజు-2024 ఫలితాలలో ఆదిత్య విద్యార్థులు అత్యున్నత స్టేట్ ర్యాంకులు సాధించి ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలో ఆదిత్య శిక్షణాపటిమను, ఆధిక్యతను మరొక్కమారు నిర్ద్వంద్వంగా ఋజువుచేసారు.

AP EAPCET (AGRI) స్టేట్ ఫలితాలలో ఎన్.హెచ్.డి.ఎస్.ఎస్. రవి కిరణ్ 13వ ర్యాంకు, వై. నమితా రాణి 31వ ర్యాంకు, కె.ఎస్.బి.టి. సుందరి 67వ ర్యాంకు, వి.సృజన్ 76వ ర్యాంకు, ఎమ్. విశ్వంత్ 79వ ర్యాంకును సాధించారు. ఇంకా 114, 156, 198, 205....మరెన్నో అత్యుత్తమ, అత్యధిక ర్యాంకులను విద్యార్థులు సాధించారు.

AP EAPCET (ENG) స్టేట్ ఫలితాలలో బి.ఆర్.రామ్ సహన్ 25వ ర్యాంకు, జి.ఫణింద్ర 47వ ర్యాంకు, బి.రోహిత్ చౌదరి 57వ ర్యాంకును సాధించారు. ఇంకా 100, 112, 129, 153, 166, 170 ..... మరెన్నో అత్యుత్తమ, అత్యధిక ర్యాంకులను విద్యార్థులు సాధించారు. అత్యున్నత స్టేట్ ర్యాంకులు సాధించి, ఆదిత్య ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో అగ్రగామినని ఋజువు చేసుకొందని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్. శేషారెడ్డి అన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి ప్రణాళికలు రూపొందించటం వల్లనే ఇలాంటి అద్భుత విజయాలను ఆదిత్య విద్యార్థులు సాధిస్తున్నారని ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె. దీపక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విజేతలను ప్రత్యేకంగా అభినందించారు.

ap-EAPCET-2024లో 50 ర్యాంకులలోపు 4 గురు, 100 ర్యాంకులలోపు 9 మంది, 500 ర్యాంకులలోపు 39 మంది, 1000 ర్యాంకులలోపు 62 మంది, విద్యార్థులు అత్యుత్తమ స్టేట్ ర్యాంకులను సాధించారు.

ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్. లక్ష్మీరాజ్యం, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్. శృతి, డైరక్టర్,ఎన్. సుగుణ, ఐఐటి ప్రిన్సిపాల్ జె.మెయిన, కో-ఆర్డినేటర్ కె.లక్ష్మీకుమార్, అకడమిక్ డైరక్టర్ఎస్.వి.రాఘవరెడ్డి,ఎస్.పి.గంగిరెడ్డి, పి.సత్యనారాయణ రెడ్డి, ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్.ఫణీంద్ర మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.

ఎంసెట్ ఫలితాల్లో
కెఎస్ఎన్ కళాశాల విద్యార్థులు విజయ డంఖా

సామర్లకోట, మేజర్ న్యూస్ : ఎంసెట్ ఫలితాలలో కాకినాడ జిల్లా సామర్లకోట కె.ఎస్ ఎన్. విద్యార్థులు విజయ డంఖా మ్రోగించారు. మంగళవారం విడుదలైన ఎంసెట్ ఫలితాల్లో కళాశాలకు చెందిన ఎస్.వి.ఎస్. విశిష్ట 2260,ఎన్. సిద్ధార్థ 2710, పి.తులసి 3840, జి.తనుశ్రీ 4114, ఆర్. బేబీ విజయ లక్ష్మి 4274,ఎస్.దివ్య 4660 ర్యాంకులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రాధాకృష్ణ తెలియచేసారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను,కళాశాల బోధన సిబ్బంది డైరెక్టర్ శ్రీను, ఎ.ఓ వెంకటేశ్వరరావు,కరెస్పాండంట్ కుమారి అభినందించారు. కళాశాల ఏవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సామర్లకోటకు చెందిన కేఎస్ఎన్ కళాశాల విద్యార్థులు ఎంసెట్ ఐఐటి జేఈ మెయిన్స్ పోటేల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు ప్రతి సంవత్సరం ఐఐటి సీట్లు తో పాటుగా మంచి ఉన్నతమైన ఇంజనీరింగ్ కళాశాలలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులకు సీట్లు వస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎంసెట్లో ర్యాంకర్ సాధించిన విద్యార్థులను మంగళవారం సాయంత్రం ప్రత్యేకంగా అభినందించారు.

ఉపాధి హామీ కూలీ బకాయిలు చెల్లించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

పిఠాపురం, మేజర్ న్యూస్ : ఉపాధి కూలీల బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా కార్యదర్శి కే. ఎస్.శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పిఠాపురం మండలం జములపల్లి గ్రామంలో ఉపాధి పనుల వద్ద సంఘం జిల్లా, మండల నాయకులు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కూలీలు తాము నెల రోజుల క్రితం చేసిన ఐదు వారాల కూలి నేటికీ చెల్లించలేదని, దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని సంఘం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అర కొర కూలీతో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీల కూలీ సొమ్ము 4,5 వారాలైనా ఇవ్వకపోవడం అన్యాయం అని, కూలీ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. సింహాచలం, పిఠాపురం మండల నాయకులు ఆర్. భూలోకం, బుల్లబ్బాయి, బాబ్జి, సూరిబాబు పాల్గొన్నారు.

ఐదు లీటర్లు నాటు సారాతో వ్యక్తి అరెస్ట్

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలోని వసంతవాడ గ్రామంలో పోలీసులు ఆకస్మిక దాడులు చేసి ఒక వ్యక్తి నుంచి అక్రమంగా రవాణా చేయుటకు సిద్ధంగా ఉన్న ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది జరిపిన దాడిలో వసంత వాడకి చెందిన కారంకి నాగరాజును 5 లీటర్ల నాటుసారాతో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జె.నరశింహా నాయక్ పి.పి. యూనిట్ పిఠాపురం, సామాజిక ఆరోగ్య కేంద్రం, పిఠాపురం, చేబ్రోలు ఆరోగ్య కేంద్రాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించి వైద్య, ఉద్యోగులు హాజరు మరియు ఆయా ఆరోగ్య కేంద్రములలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు మరియు సేవలపై పర్యవేక్షించారు. ఆ కేంద్రంలో సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని, మాతా, శిశు ఆరోగ్య సేవలు మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. చేబ్రోలు ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ పార మీటర్ లు నందు మరింత ప్రగతి సాధించాలని ఆదేశించారు. ప్రమాద కర పరిస్థితి లో వున్న గర్భిణి స్త్రీ లను ముందుగ గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అయ్యే విధంగా మరియు ప్రసవంతర సేవలు ఖచ్చితంగా అమలు చెయ్యాలని సిబ్బందికి సూచించారు. ఆశ డే మీటింగ్ కు కూడా హాజరై ఆశల పనితీరు కూడా సమీక్షించారు. ఇక ముందు కూడా మాతృ మరణాల సంఖ్య తగ్గించడం కొరకు మరింత భాద్యత వహించి ప్రతి ఆరోగ్య కేంద్రంలో మాతా, శిశు మరణాలు జరగకుండా అవగాహనా సదస్సులు చెయ్యాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు. కావున సిబ్బంది అందరూ మాతృ, శిశు మరణాలు తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ పనిచెయ్యాలని ప్రభుత్వ ఆదేశించిన మాతా, శిశు లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ గురించి సమీక్షించారు. ఎప్పటికప్పుడు అన్ని యాప్ లలో వివరాలు నమోదు చేయుటను పరిశీలించి నూటికి నూరు శాతం నమోదు అయ్యే విధంగా చూడాలని సిబ్బంది సహకారాన్ని కోరుతూ వారికీ తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా

కాకినాడ, మేజర్ న్యూస్ : ఇంటిగ్రేటెడ్ కూల్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్‌బిఐ లైఫ్, శ్రీనివాసా మెడిసిస్టమ్స్ మరియు అపోలో ఫార్మసీ నందు పనిచేయుటకుగాను ఈ నెల 14న ఉదయం 10 గంటల నుండి జిల్లా ఉపాధి కార్యాలయం, కాకినాడలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల పురుషులు, మహిళలు తమ సర్టిఫికెట్ల బయోడేటా జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కార్యాలయానికి హాజరు కావాల్సిందిగా జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంటిగ్రేటెడ్ కూల్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు హెచ్‌విఎసి ట్రైనీ మరియు టెక్నీషియన్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందని ఐటిఐ లేదా మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా కలిగివుండి, 18-35 సంవత్సరాల పురుష అభ్యర్థులు అర్హులని, జీతం రూ.10 వేల నుండి రూ.12 వేలవరకూ ఉంటుందన్నారు. ఎంపికైనవారు కాకినాడ, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, హైదరాబాద్‌లలో జాబ్ చేయాల్సి వుంటుందన్నారు. హైదరాబాద్‌లో జాబు చేసేవారికి ఉచితంగా ఎకామిడేషన్ ఉందని తెలిపారు. ఎస్‌బిఐ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌వారు డెవలప్‌మెంట్ మేనేజర్, ఏజెన్సీ మేనేజర్, ఉత్కర్ష్ మేనేజర్, సేల్స్ ఆఫీసర్, లైఫ్ మిత్ర పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తోందని, ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ కలిగిన 20 - 35 సంవత్సరాల పురుష, మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. కాకినాడ జిల్లాలో, తూర్పుగోదావరి మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలల్లో పలు లోకేషన్లలో పనిచేయాల్సి వుంటుందన్నారు. జీతం రూ.10 వేల నుండి రూ.30 వేలు ఉంటుందని, టిఎ, డిఎలు, ఇన్సెన్టివ్స్ అదనం అని తెలిపారు. శ్రీనివాసా మెడిసిస్టమ్స్‌లో అల్ట్రా సౌండ్ అప్లికేషన్స్ & మెడికల్ ఎక్విప్‌మెంట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందని, ఎలక్ట్రానిక్స్‌లో డిప్లొమా, ఎలక్ట్రానిక్స్‌లో ఏదైనా డిగ్రీ, ఎం.ఎస్. ఆఫీస్ తో బిబిఎ, ఎంబిఎ విద్యార్హత కలిగిన 18-30 సంవత్సరాల పురుష, మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కాకినాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరులలో పనిచేయాల్సి వుంటుందన్నారు. జీతం రూ.10 వేల నుండి రూ. 20 వేలు ఉంటుందని, టిఎ, డిఎలు, ఇన్సెన్టివ్స్ అదనం అని తెలిపారు. అపోలో ఫార్మసీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, ఫార్మసీ ట్రైనీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందని 18-30 సంవత్సరాల వయస్సు గల, ఎస్ఎస్సి, ఇంటర్, ఏదైనా డిగ్రీ, ఫార్మసీ విత్ పిసిఐలో డిబిఎం విద్యార్హత కలిగిన పురుష, మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కాకినాడ మరియు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా పనిచేయాల్సి వుంటుందని, జీతం రూ.10,500 నుండి రూ.18 వేలు ఉంటుందన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ అదనం అని జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు తెలియజేశారు.

స్టూడెంట్స్ కిట్స్ పాయింట్‌ను పరిశీలించిన సిఎంఓ

సామర్లకోట, మేజర్‌న్యూస్ : సామర్లకోట మండలానికి వచ్చిన స్టూడెంట్ కిట్స్ ఏర్పాటుచేసిన కేంద్రాన్ని కాకినాడ జిల్లా సీఎంఓ చామంతి నాగేశ్వరరావుమంగళవారం పరిశీలించారు .మండల విద్యాశాఖాధికారి 2 పి.పుల్లయ్య ఆధ్వర్యంలో సామర్లకోట మండలంలోని స్కూల్స్ కి వచ్చిన స్టూడెంట్ కిట్స్ ను పరిశీలించడం జరిగినది . ఈ కిట్స్ లోని షూస్ కొలతలు ఎలా ఉన్నాయి.

అని పరిశీలించడం జరిగినది. మండలంనకు వచ్చిన స్టూడెంట్ కిట్స్‌ను పరిశీలించి సంతృప్తిను వ్యక్త పరచిరి. ఈ సందర్భంగా సీఎం ఓనాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రత్యేక జగనన్న విద్యా కానుక పేరిట పంపిణీ చేసే విద్యా కానుకలను ఇకనుండి స్టూడెంట్ కిట్స్‌గా ప్రభుత్వ పేరు మార్చిందని తెలిపారు ఇప్పటివరకు ప్రతి మండలానికి నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు బూట్లు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు త్వరలో విద్యార్థికి సంబంధించిన యూనిఫారాలు బ్యాగులు రానున్నాయని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 పి.పుల్లయ్య, సీఆర్పీలు,ఎంఆర్సి సిబ్బంది పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు పూర్తి

కాకినాడ, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో బుధవారం ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కొలువుదీరనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం వద్ద కేసారిపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని మున్సిపాలిటీల ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా ప్రజలంతా వీక్షించేందుకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లాలో మున్సిపాలిటీ, ఇతర ముఖ్యమైన ప్రాంతాలలో 19 యల్ ఇ డి స్క్రీన్ లి ఏర్పాటు చేశారు.బుధవారం ఉదయం 10.00 గంటలు నుంచి ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం అన్ని మున్సిపాలిటీలలో ప్రధాన కేంద్రాలలో ప్రారంభమవుతుంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుగారు ఉదయం 11.27 నిమిషాలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. దీన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు మున్సిపాలిటీలు, కేంద్రాల్లో 19 భారీ ఎల్ఈడి స్క్రీన్లు, టివి సెట్లను ఏర్పాటు చేశారు.

ఒక పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా ప్రభుత్వ భవనాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. కలెక్టరేట్ కాంప్లెక్స్, తాసిల్దార్ కార్యాలయాలు, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు, జిల్లా అధికారుల కార్యాలయాలు సోమవారం రాత్రి నుంచే విద్యుత్ వెలుగులతో మిరుమిట్లు గొలుపుతున్నాయి.

ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ దీపాలంకరణ

కాకినాడ,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 12న ప్రమాణస్వీకార మహోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రంగు రంగుల విద్యుత్‌దీపాలతో కాకినాడ కలెక్టర్ కార్యాలయాన్ని అలంకరించారు. అదేవిధంగా కాకినాడ జిల్లాలో ఆర్డీవో కార్యాలయాలతో పాటు అన్ని తాసిల్దార్,మండల అభివృద్ధి అధికారికార్యాలయాలు, ఇతర ప్రభుత్వఅ ధికారులకా ర్యాలయాల నువిద్యుత్ దీపాలతో అలంకరించి, పిరమిట్లు గొలిపేలా విద్యుత్ కాంతిని ఏర్పాటు చేశారు.

ఘనంగా సినీ నటులు కల్కి జన్మదిన వేడుకలు

యు.కొత్తపల్లి మేజర్ న్యూస్ : సినీ నటులు కల్కి పేరూరి జన్మదిన వేడుకలు కొత్తపల్లి మండలంలో ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు స్నేహితుల మధ్య అంగరంగ వైభవంగా ఈ జన్మదినం వేడుకలు జరిగాయి. మొదటిగా ఆయన సోదరుడు స్నేహితుడు అయినటువంటి ఆదిమూలం గంగాధర్‌రావు ఆధ్వర్యంలో, అలాగే ఉప్పాడలోన హెల్త్ ప్లస్ మెడికల్ షాప్ శ్రీనివాస్, నాగరాజుల ఆధ్వర్యంలో, త్రినాథ్ ఫ్యాబ్రిక్స్ యజమానులు దైవం జ్యోతి, దైవం మహేశ్వర ఆధ్వర్యంలోనూ ఇలా మరో కొన్నిచోట్ల కేకులు కట్ చేస్తూ ఆయన జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే సోషల్ మీడియాలోనూ వాట్సాప్ గ్రూపులో ఫేస్‌బుక్‌లో ఎంతోమంది పోస్టులు పెడుతూ ఆయనకు పుట్టినరోజు వేడుకలు తెలిపారు. సినీ హాస్యనటలు గౌతమ్‌రాజ్ ఫోన్‌లో పుట్టినరోజు వేడుకలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఫోన్‌లోను వాట్సాప్ గ్రూపులో మరియు సోషల్ మీడియాలో అలాగే ఎవరైతే కేకులు కట్ చేయించారో వాళ్లకు ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని కల్కి అన్నారు.

ప్రాణ స్నేహితుడు కోసం పలు సేవా కార్యక్రమాలు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం జి.రాగంపేట భాస్కర కాలనీ యువత ప్రసాద్ యూత్ సభ్యులు గ్రామంలోని భాస్కర కాలనీకి చెందిన లొల్ల ప్రసాద్ 9వ జ్ఞాపకార్థం సందర్భంగా గ్రామంలోని సచివాలయం వద్ద సోమవారం మజ్జిగ పంపిణి చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ టిడిపి అధ్యక్షులు జల్దాని సుబ్రహ్మణ్యం (బాబీ) ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో మంచి పరిణామమని ఆయన తెలిపారు. అనంతరం సామర్లకోట, పెద్దాపురం పరిసరాలలో భిక్షాటన చేస్తున్న వార్కి ఆహార ప్యాకెట్లు అందజేశారు. పులిమేరులో గల శాంతివర్ధన దివ్యాంగ పాఠశాల, పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి నందు పళ్ళు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ యూత్ సభ్యులు లొల్ల వీరబాబు, మేడిది వీరబాబు, బండారు శ్రీను, సలాది విజయ్, చలమర్ల కార్తిక్, ఎర్రమిల్లి నాగవీరశివ, అమ్మిన వెంకటేష్, ఆరుమిల్లి లక్ష్మణ్, చిత్త శివ, గోకిన సురేష్, తోట వెంకటేష్, కొట్టు అర్జున్, పూడి అజయ్, పాలాని సురేష్, లొల్ల గంగాధర్, జాగారపు సాయి పాల్గొన్నారు.

ఆ్రా జూ్రాజజు-2024 ఫలితాలలో 'శ్రీ చైతన్య' విద్యార్థి దామిశెట్టి సిద్ధార్థకు స్టేట్ 11వ ర్యాంకు

కాకినాడ, మేజర్‌న్యూస్ : జూన్ 11న వెలువడిన ఆ్రా జూ్రాజజు-2024 ఫలితాలలో కాకినాడ శ్రీ చైతన్య విద్యార్థి దామిశెట్టి సిద్ధార్థ అగ్రికల్చర్ మరియు ఫార్మసీ విభాగమునందు స్టేట్ 11వ ర్యాంకు సాధించాడు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాలలఎగ్జిక్యూటివ్ ఎజిఎంఎం.హరిప్రసాద్,డీన్ ఎం.శ్రీనివాస్, ఎజిఎం ఎ.రాంబాబు మరియు ప్రిన్సిపాల్స్ అభినందించారు.

సీఎం ప్రమాణస్వీకార వీక్షణకు ఏర్పాట్లు

- 9 చోట్ల ప్రత్యక్ష ప్రసారాలు- కమిషనర్ జే వెంకటరావు వెల్లడి

కాకినాడ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారాన్ని వీక్షించేందుకు వీలుగా బుధవారం ఉదయం 11 గంటలకు కాకినాడ నగరంలో 9చోట్ల ఏర్పాట్లు చేసినట్టు నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ స్మార్ట్‌సిటీ సమావేశ మందిరం, కళాక్షేత్రంలతోపాటు రేచర్లపేట అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, 12వ డివిజన్‌లోని నూకాలమ్మ మాన్యం కమ్యూనిటీ హాల్, 21వ డివిజన్ కబేళా సమీపంలోని ముస్లిం కమ్యూనిటీ హాల్, 24వ డివిజన్ అన్నమఘాటీ సమీపంలోని ముగ్గుపేట కమ్యూనిటీ హాల్, 49వ డివిజన్ ఆదర్శనగర్ కమ్యూనిటీ హాల్, 36వ డివిజన్ బాలాజీచెరువు సెంటర్, 14వ డివిజన్ ఏటిమొగ బోటు బిల్డింగ్ యార్డు సమీపంలో ప్రత్యక్ష ప్రసారాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి పలువురు అధికారులను ఇన్‌చార్జ్‌లుగా నియమించామన్నారు. ప్రజలు తమ సమీపంలోని కమ్యూనిటీహాల్స్ వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌లు ద్వారా ప్రమాణస్వీకారోత్సవ ప్రత్యక్షప్రసారాలను వీక్షించవచ్చునని తెలిపారు.

అనాధలకు ఆశ్రయం కల్పిస్తాం

కాకినాడ,మేజర్‌న్యూస్ : ఏ ఆసరా లేని వృద్దులు,అనాధలు, అదేవిధంగా తల్లిదండ్రులు లేని పిల్లలు లేదా తల్లి తండ్రిలో ఒక్కరు లేని సెమీ ఆర్ఫన్స్ ఇలా ఎవరైనా ఉంటే వారికి ఆశ్రయం కల్పించేందుకు, పిల్లలకు ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు ఉచిత విద్య, వసతి కల్పించేందుకు తమను సంప్రదించాలని రాజమహేంద్రవరంలోని గౌతమీ జీవకారుణ్య సంఘం కార్యనిర్వహణ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ విళ్ళ పళ్ళంరాజు సూచించారు. దేవాదాయశాఖ పరిధిలో ఉన్న ఈ సంస్థ వ్యవస్థాపకులు కారుణ్యానంద స్వామి ఆశయాలకు అనుగుణంగా అనాధ ప్రేత సంస్కారం, అనాధలు అదేవిధంగా నిరుపేదలకు ఆశ్రయం కల్పించడం, అనాధ పిల్లలను చేరదీసి వారికి విద్య, వసతి సౌకర్యాలు కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.అదేవిధంగా కుష్ఠు వ్యాధితో బాధపడుతున్న వారికి కూడా తమ సంస్థలో నీడ కల్పిస్తున్నట్లు తెలిపారు. దాత ఆశయాలతో పాటు పలువురు దాతలు సహకరిస్తున్నారని ఆయన వెల్లడించారు. సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెంది వృద్ధులను భారంగా భావించే వారెవరైనా ఉంటే వారిని తమ వద్దకు పంపవచ్చు అన్నారు .చిన్నారులకు ప్రత్యేకంగా వార్డులు ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళల కోసం ప్రత్యేకంగా వసతి అదేవిధంగా వృద్ధులకు, లెప్రసీ రోగులు, చిన్నారులకు విడివిడిగా వసతి ఉంది అన్నారు. ప్రతిరోజు ఉదయం వారు మెడిటేషన్, లేదా వాకింగ్ చేసుకోవచ్చని అందుకు తగిన ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు .అలాగే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం 12 గంటలకు భోజనం ,సాయంత్రం తిరిగి అల్పాహారం, రాత్రి భోజనం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిరోజు వైద్యుని పర్యవేక్షణలో వారందరికీ వైద్య పరీక్షలు చేయించి అవసరమైన మందులు ఉచితంగానే ఇస్తామన్నారు. అత్యవసరమైన సేవలు కోసం ఐసీయూ వార్డు కూడా ఉంది అన్నారు .అలాగే జీవిత చరమాంకంలో ఉన్న వారి కోసం ప్రత్యేక విభాగం ఉందని, వారు చనిపోయే స్థితికి వచ్చినప్పుడు వారి బంధువులకు తెలియజేస్తామని వారు చనిపోతే బంధువులు రానిపక్షంలోతామేదహనక్రియలుకూడా నిర్వహిస్తామన్నారు. దయచేసి ఎవరూ రోడ్లపై వదలకుండా ఇలాంటివారు కనిపిస్తే తమ వద్దకు తీసుకురావాలని అసిస్టెంట్ కమిషనర్ పళ్లంరాజు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువు చెప్పించలేని దయనీయ పరిస్థితుల్లో ఉంటే ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా తమ వద్దకు పంపించాలి అన్నారు. గౌతమీ జీవ కారుణ్య సంఘంలో పిల్లల కోసం ప్రత్యేక విభాగం ఉందని వారికి ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్య చెప్పించడంతోపాటు వసతి, వైద్యం, ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా వారిని మెరిట్ విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుంది అన్నారు. అదే విధంగా ప్రతి హిందూ పండుగను ఇక్కడ సాంప్రదాయ పద్ధతిలో అందరితో కలిసి నిర్వహించడం జరుగుతుంది అన్నారు. కొందరు దాతలు ఇక్కడకు వచ్చి పండగలు నిర్వహిస్తారని పూర్తిగా హిందూ ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడే విధంగా ఈ సంస్థను తీర్చడం జరుగుతుందన్నారు. ఏఒక్కరు నయా పైసా కూడా చెల్లించనవసరం లేదని, పూర్తి ఉచితం అన్నారు. ఇందులో ఉన్న వృద్ధులు లేదా దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలు వారే పొందవచ్చు అని, పింఛన్, బియ్యం లాంటివి వారే తీసుకోవచ్చు అని ఇక్కడ ఇవ్వాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు తమ సంస్థలో 70 మంది పైగా వృద్ధులు, నలుగురు కుష్ఠి రోగులు, 20 మంది పైగా చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. సంస్థలో ఎవరునైనా చేర్చాలంటే వివరాల కోసం తనను 9493355777 నెంబర్ లో సంప్రదించాలని అసిస్టెంట్ కమిషనర్ కోరారు.

కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్న రాక్ యాజమాన్యం

సామర్లకోట, మేజర్ న్యూస్ : కార్మికుల జీవితాలతో రాక్ యాజమాన్యం ఆటలాడుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి డి. క్రాంతి కుమార్ విమర్శించారు. కార్మికుల అక్రమ తొలగింపులకు నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో రాక్ సిరామిక్స్ గేటు ముందు 2వ రోజు ధర్నా కొనసాగించారు. యాజమాన్యం అక్రమంగా తొలగించిన కార్మికులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాని ఉద్దేశించి క్రాంతి కుమార్ మాట్లాడుతూ రాక్ సిరామిక్స్ యాజమాన్యం నిబంధనలను, కార్మిక చట్టాను తుంగలో తొక్కిందని అన్నారు. దాదాపుగా 16 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులను ఇప్పటికి ఇప్పుడు బయటకు పంపేయడం చాలా దారుణమన్నారు. కార్మికుల రక్తమాంసాలను పిండుకుతిన్న రాక్ యాజమాన్యం అర్ధాంతరంగా కార్మికులను రోడ్డున పడేసిందని అన్నారు. లాభాలవేటలో కార్మికులను బలిచేయడం దారుణమైన విషయమని తొలగించిన కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు. సమస్య పరిష్కారం అయ్యే వరకూ కార్మికుల పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జునరావు, గంగాధర్, క్రాంతి, మంగారావు,అర్జున్ రావు,మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు పదవీ స్వీకార కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కోసం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రి వర్గ సభ్యులు బుధవారం చేపట్టనున్న పదవీ స్వీకార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్ష ప్రసారం కోసం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత తెలియ చేశారు. ఇందుకోసం జిల్లాలో 29 ప్రదేశాల్లో డిజిటల్ స్క్రీన్స్ ఏర్పాటు చేసి జిల్లా ప్రజలు ప్రత్యక్షంగా తిలకించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు.

తూర్పు గోదావరి జిల్లాలో ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు వేదికలు .. మునిసిపల్ / మండలం వారీగా....

అనపర్తి – కళావేదిక, అనపర్తి
బిక్కవోలు – కాపుల కల్యాణ మండపం, మార్కెట్ దగ్గర
రంగంపేట – శ్రీ కాకతీయ కమ్మ కళ్యాణ మండపం, వడిసలేరు
దేవరపల్లి– ఆర్య వైశ్య కల్యాణం మండపం, బస్టాండ్ దగ్గర
గోపాలపురం – ఆర్య వైశ్య కల్యాణమండపం
నల్లజర్ల – ఎంపిడిఓ కార్యాలయం
గోకవరం – ఆదర్శ ఫార్మసీ కాలేజీ కొత్తపల్లి
కొవ్వూరు అర్బన్ – యువరాజ్ ఫంక్షన్ హాల్
కొవ్వూరు – ఎంపిడిఓ కార్యాలయం
తాళ్లపూడి – తాళ్లపూడి గ్రామ పంచాయతీ
చాగల్లు – సుబ్రహ్మణ్యేశ్వర ఆడిటోరియం, ఆంజనేయ స్వామి గుడి వెనుక వైపు
నిడదవోలు రూరల్ – గీతా మందిరం, సమిశ్రగూడెం
నిడదవోలే అర్బన్ – రోటరీ ఫంక్షన్ హాల్
ఉండ్రాజవరం – శివాలయం సెంటర్
పెరవలి – ఎంపిడిఓ కార్యాలయం
కడియం – దేవి సెంటర్, కడియం
రాజమహేంద్రవరం రూరల్ – నరసింహరాజు కళ్యాణ మండపం, బొమ్మూరు
కోరుకొండ – మండల ప్రజా పరిషత్,
రాజానగరం –మండల ప్రజా పరిషత్,
సీతానగరం – జివికె కన్వెన్షన్ హాల్
రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ పరిధిలో – ఆనం కళా కేంద్రం, సుబ్రహ్మణ్య మైదానం , రామాలయం సెంటర్ , ఏ వి ఎ రోడ్డు, పుష్కర్ ఘాట్ , ఎమ్ ఎస్ ఆర్ హై–టెక్ బస్ షెల్టర్, ఏ సీ గార్డెన్స్ మునిసిపల్ కళ్యాణ మండపం , మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం, క్వారీ పేట సెంటర్ , రౌతు తాతలు కళ్యాణ మండపం

14న కిట్స్ ఫార్మసిలో ప్రాంగణ ఎంపికలు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండల పరిధిలో ఉన్న దివిలి గ్రామంలో కిట్స్ మహిళల ఫార్మసి కళాశాలలో ప్రముఖ బహుళ జాతీయ సంస్థ ఆప్టిమస్, ఫార్మా పాఠశాల ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేది శుక్రవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని, కళాశాల ప్రిన్సిపాల్ డా.గుడిపాటి మధు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ బి.ఫామ్ డిగ్రి, బి.ఎస్సి డిగ్రి, ఆర్గానిక్ కెమిస్ట్రి, ఎమ్.ఫామ్, ఎమ్మెస్సి పూర్తిచేసిన గ్రాడ్యుయేట్ విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు. కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు తెలుపుతూ వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ఆధారంగా నియమకాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్ మరియు విశాఖపట్టణం పరిధిలో ఈ సంస్థలో ఉద్యోగావకాశాలు కలవని, ఎంపికైన వార్కి వార్షిక వేతనం రూ.2–3 లక్షలు జీతభత్యాలు అందజేస్తారని ప్రిన్సిపాల్ వివరించారు.

కలెక్టర్ ఆదేశాలను కాలయాపన చేయకుండా అమలు చేయాలి

జగ్గంపేట, మేజర్ న్యూస్ : గుర్రప్పాలెం సీలింగ్ భూముల పై సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్న మండల అధికారుల తీరును నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట తహసిల్దార్ వారి కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కు మెమోరాండం అందజేశారు. ఈ ధర్నాకు నాయకత్వం వహించిన ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ గుర్రపాలెం సీలింగ్ భూమి సమస్యపై గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ నెలలో సుమారు 16 రోజులు నిరవధక నిరసన దీక్షల నేపథ్యంలో కలెక్టర్ ఆదేశం మేరకు పెద్దాపురం ఆర్డీవో, ఆనాడు ఆందోళనకారులతో చర్చించి , మీడియా సాక్షిగా దీక్షలు విరమింప చేశారని, విచారణ అనంతరం సాగుదారులైన దళిత, ఇతర పేదలకు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించిన, జగ్గంపేట మండల అధికారులు కాలయాపన చేస్తూ నేటికీ ఏడు నెలలు గడిచిన పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ ఏడు నెలలలో 200 కు పైగా అనేకసార్లు కలెక్టర్ ఆఫీస్ మరియు ఆర్‌డిఓ ఆఫీస్ , జగ్గంపేట ఎమ్మార్వో ఆఫీస్ కు తిరిగామన్నారు.కలెక్టర్, ఆర్డీవో క్లియరెన్స్ ఇచ్చిన జగ్గంపేట ఎమ్మార్వో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే కలెక్టర్ ఆదేశాలను జగ్గంపేట తహసిల్దార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరల ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, సహాయ కార్యదర్శి కడితి సతీష్, దేశెట్టి సురేష్, చిన్న, చేదులూరి లక్ష్మి, విజ్ఞాన జ్ఞాన రత్నం, బోనపాటి బుజ్జి, కోసమా నారాయణమూర్తి, వడ్లమూరి ఏసమ్మ, చల్లారత్నం పాల్గొన్నారు.

గిరిజన రైతులకు సబ్సిడీపై విత్తనాల పంపిణీ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో మంగళవారం ఏవో రమేష్ నాయుడు ఆధ్వర్యంలో గిరిజన రైతులకు సబ్సిడీపై విత్తనాల పంపిణీ చేశారు. రాజవొమ్మంగి రైతు భరోసా కేంద్రం వద్దస్థానిక సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జడ్పిటిసి వడుగుల జ్యోతిలు ముఖ్య అతిథులుగా పాల్గొని విత్తనాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న విత్తనాలు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడిని సాధించాలన్నారు. మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయుడు మాట్లాడుతూ మండలానికి 1360 క్వింటాలు వరి విత్తనాలు కావలసి ఉండగా 860 క్వింటాల్ విత్తనాలు రాజవొమ్మంగి, శరభవరం,జడ్డంగి, కొమరాపురం రైతు భరోసా కేంద్రాల వద్దసిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. వీటితోపాటు పచ్చిరొట్ట, జీలుగు విత్తనాలు ఉన్నాయన్నారు. ప్రతి రైతు విత్తనాలు జల్లే 20 రోజులు ముందు జీలుగ, పచ్చి రొట్ట విత్తనాలు వేసుకున్నట్లయితే నేల బలం తేరి ఎరువులు వాడకం తగ్గించుకోవచ్చు అన్నారు. మొక్కకు 18 రకాల పోషకాలు కావలసి ఉండగా రైతులు యూరియా, డి ఏ పి, పొటాస్ మాత్రమే వేయడం వల్ల మూడు రకాలు పోషకాలు మాత్రమే అందుతాయన్నారు. ప్రతి రైతు ఎకరానికి 50 కేజీల సూపర్ దమ్ము పట్టేటప్పుడు ముందుగా జల్లాలి అన్నారు. అలానే వేప పిండి ఉపయోగించడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని సాధించవచ్చు అన్నారు. ఎం టియు 13 18 రకం నాటడం వల్ల ఎకరాకు 40 బస్తాలు దిగుబడి వస్తుందన్నారు. ప్రస్తుతం1061 ఇంద్ర, 11 21 శ్రీదుతి, 13 18, నెల్లూరు సన్నాలు విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు ఏవో తెలిపారు. విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీటీసీ లు మీన వల్లి సుబ్బారావు, నల్ల సత్తిబాబు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, సిహెచ్ శివ, మాజీ సర్పంచ్ సిహెచ్ అప్పారావు, వార్డ్ మెంబర్,మరి చర్ల వీరలక్ష్మి లు ప్రసంగించారు.టిడిపి మండల కార్యదర్శి ఎం కేశవ్ టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు ఎంసావిత్రి, అంకం రవికుమార్, అద్దేపల్లి చిన్న రావు,లోతా లక్ష్మణరావు, కనిగిరి వీరబాబు, సిగరెట్ల వీరబాబు, రైతులు ఉన్నారు.

15 టన్నుల పిడిఎస్ బియ్యం పట్టివేత

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట గ్రామ సమీపములోని వ్యానులో పి.డి.ఎస్(రేషన్ బియ్యం) తరలిస్తున్నారన్న సమాచారముతో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతో వాహనంను అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. సదరు వాహనం నందు గల 305 బస్తాలలో సుమారు 15,250 కేజీల పి.డి.ఎస్ బియ్యంను గుర్తించటమైనది. సదరు పి.డి.ఎస్ బియ్యం కాకినాడ జిల్లాలోని పిఠాపురం మండలములోని బి. ప్రత్తిపాడు గ్రామమునకు చెందిన బి. అచ్చబాబు చెందినది, సదరు పి.డి.ఎస్ బియ్యంను కాకినాడ నుండి జగ్గంపేట మండలములోని పౌల్ట్రీ ఫార్మ్ లకు రవాణా చేయుచున్నారు. వాహనము వెలుగు గంగరాజు చెందినది. సుమారు రూ 10,93,875/– లు విలువ గల 15,250 కేజీల పి.డి.ఎస్(రేషన్ బియ్యం)ను, వాహనంను సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేసి 6–ఏ క్రింద కేసు నమోదు చేసి సంబందిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్ కు సిఫారసు చేయటమైనది. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్(చౌక బియ్యం) అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. ఎవ్వరైనా పి.డి.ఎస్(చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపియున్నారు. ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారులు భార్గవ మహేష్, వలి, వీరబాబు, సి.ఎస్.డి.టి కృష్ణ మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ కుటుంబానికి పోలీసుల కౌన్సిలింగ్

కొవ్వూరు,మేజర్‌న్యూస్ : తూర్పుగోదావరిజిల్లా కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం చెందిన రాజు దంపతులు వారికుటుంబ సభ్యులు వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు 2024 ఎలక్షన్లలో జగన్మోహన్ రెడ్డి ఓడిపోవడాన్ని తట్టుకోలేక మనస్తాపం చెంది కొవ్వూరు గామన్ ఇండియా బ్రిడ్జిపై నుంచి గోదావరిలో దూకేస్తానని భార్య ఇద్దరు పిల్లలతో ఆత్మహత్య యత్నం చేశాడు.సకాలంలో స్పందించిన పోలీసులుమీడియావారు అడ్డుకొని వారి నలుగురిని నచ్చజెప్పి బయటకు తీసుకొచ్చారు. సందర్భంగా రాజు మాట్లాడుతూ జగనన్నఓడిపోవడంలో ఈవీఎంల ట్యాంపరింగ్ ఉందని ఈ వీడియో ద్వారా రాష్ట్రపతికి తెలియజేస్తున్నది ఏమిటంటే ఇప్పటికిప్పుడు మళ్లీ ఎలక్షన్ జరపాలని అన్నాడు. ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ ద్వారా ఎలక్షన్ జరిగితే జగనన్నే అధిక మెజారిటీతో గెలుస్తాడని ఆవేదన వ్యక్తం చేశాడు. వారికి కొవ్వూరు పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు.

కానూరు పీహెచ్సీ ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు

పెరవలి,మేజర్‌న్యూస్ : కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కానూరుఅగ్రహారం గ్రామంలో జూన్ 11వ తేదీ మంగళవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవంకార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమల వల్ల ప్రజలకు వచ్చే వివిధ రకాల జ్వరాలు గురించి వివరించి దోమలను లార్వా దశలోనే నాశనం చేసే విధానం తెలియజేసి మరియు ప్రజలు దోమలు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలువివరించారు.ఈఅవగాహన కార్యక్రమం లో ప్రజలు,వైద్య సిబ్బంది సూపెర్వైజర్స్, ఏఎన్ఎంలు అసిస్టెంట్, హెల్త్ సూపర్వైజర్లు ఆశాకార్యకర్తలుమరియుసచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కే హేమరాజు పాల్గొని ప్రజలకు దోమలు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.

బొలిశెట్టి విజయం కోరుతూ చేసిన పూజల్లో యువ నేత రాజేష్

పెంటపాడు,మేజర్ న్యూస్ : పెంటపాడు మండలం ముదునూరు గ్రామంలో బొలిశెట్టి విజయం కోరుతూ చేసిన పూజల్లో చివరి రోజు బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు రాజేష్ పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలందరికీ ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందాలని యువ నేత బొలిశెట్టి రాజేష్‌పేర్కొన్నారు .పెంటపాడు మండలం ముదు నూరులోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద 41 రోజులుగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ విజయాన్ని కోరుతూ చేపట్టినపూజాకార్యక్రమాలు మంగళవారంతో ముగియడంతో ఆయన ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు.ఈకార్యక్రమంలో ఉమ్మడి పార్టీల కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.